## బిజెపి ఎంఎల్‌సి ఆఫర్‌ను తిరస్కరించిన ఆప్ నేత కుమార్‌విశ్వాస్



**లక్నో, మార్చి 20:** హిందీ కవి, ఆమ్‌ఆద్మీ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన కుమార్ విశ్వాస్‌కు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అధికార బిజెపి ఎంఎల్‌సి పదవిని ఆఫర్ చేయగా తిరస్కరించారు. యుపిలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదలైంది. మరోవైపు నామినేటెడ్ పదవులు కూడా ఉన్నాయి. కొంత కాలంగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీరు పట్ల కుమార్ విశ్వాస్ విమర్శలు గుప్పిస్తున్నారు. దాంతో, ఆయణ్ని తమ పార్టీలో చేర్చుకునేందుకు బిజెపి యత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎందుకోగాని, బిజెపిలో చేరేందుకు విశ్వాస్ మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమంలో విశ్వాస్, కేజ్రీవాల్ కలిసి పనిచేశారు. అయితే, వారి మధ్య రాజకీయ విభేదాలు తలెత్తడంతో ఆప్ రాజకీయాలకు విశ్వాస్ దూరంగా జరిగారు.

# దేశంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

**1375.57 బిలియన్ యూనిట్లకు చేరిక**

**తెలంగాణలో భారీగా పడిపోయిన వినియోగం**

**9,468 మెగావాట్లకు తగ్గిన కరెంట్ డిమాండ్**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** దేశంలో క్రమంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఇదే సమయంలో తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలతో కరెంటు వినియోగం భారీగా తగ్గింది. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది విద్యుత్ వినియోగం పెరిగింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో విద్యుత్ వినియోగం 10 శాతం పెరిగి 1375,57 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. 2021-22 సంవత్సరంలో సరఫరా అయిన విద్యుత్‌ను ఇప్పటికే అధిగమించినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1245.54 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. తాజాగా ఈ ఏడాది దాన్ని మించిన విద్యుత్ వినియోగం జరిగింది. ముఖ్యంగా వేసవి కాలంలో అధిక విద్యుత్ డిమాండ్ ఉండనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న నెలల్లో విద్యుత్ వినియోగం రెండంకెలకు పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు భావిస్తున్నారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఏప్రిల్‌లో దేవంలో గరిష్ట విద్యుత్‌కు డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తోంది. 229 గిగావాట్ల విద్యుత్ వినియోగం ఉండే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే నెలలో నమోదైన 215.88 గిగావాట్ల కన్నా ఈ ఏడాది ఎక్కవగా ఉండనుందని చెబుతున్నారు. మరోపక్క విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. విద్యుత్ కోతలు, లోడ్ షెడ్డింగ్‌లకు వెళ్లవద్దని రాష్ట్రాలకు సూచించింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారితంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లన్నీ ఈ నెల 16వ తేదీ నుండి జూన్ 15వ తేదీ వరకూ పూర్తి స్థాయి స్థామర్థ్యంతో పనిచేయాలని విజ్ఞప్తి చేసింది. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపధ్యంలో రాబోయే నెలల్లో గృహోపయోగ, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

**తెలంగాణలో 186 ఎంయుకు పడిపోయిన డిమాండ్**

కాగా తెలంగాణలో విద్యుత్ వినియోగం భారీగా తగ్గిపోయింది. గత వారం రోజుల క్రితం 14700 మెగావాట్లకు పైగా నమోదైన విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా 9468 మెగావాట్లకు (186 మిలియన్ యూనిట్లు) పడిపోయింది. ఒకానొక దశలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా అత్యధికంగా రికార్డు స్థాయిలో 15254 మెగావాట్ల వినియోగం నమోదైంది. రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్ వినియోగం ఈవిధంగా పెరగడం ఇదే తొలిసారి. గత ఏడాది మార్చి నెలలో 14160 మెగావాట్లు అత్యధిక విద్యుత్ వినియోగం జరగ్గా, ఈ సారి డిసెంబరు నెలలోనే ఆ రికార్డును అధికమించి 15254 మెగావాట్ల మేర పీక్ డిమాండ్ నమోదైంది. ఈ వేసవి కాలంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 16 వేల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు.

మొత్తం విద్యుత్ వినియోగంలో వ్యవసాయ రంగానికి 37 శాతం వినియోగిస్తుండగా, మిగిలింది పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, గృహోపయోగ రంగాలకు వాడుతున్నారు. గత పది రోజులుగా రాష్ట్రంలో నమోదైన డిమాండ్‌ను పరిశీలిస్తే ఈ నెల 11వ తేదీన రాష్ట్రంలో 14409 మెగావాట్ల (288.389 మిలియన్ యూనిట్లు) విద్యుత్ వినియోగం జరగ్గా, 12వ తేదీన 14200 మెగావాట్లు (289.733 మిలియన్ యూనిట్లు), 13వ తేదీన 14597 మెగావాట్లు (292.622 మిలియన్ యూనిట్లు) విద్యుత్ వినియోగం నమోదైంది. 14వ తేదీన 15254 మెగావాట్లు (297.89 మిలియన్ యూనిట్లు), 15వ తేదీన 15148 మెగావాట్లు (294.758 మిలియన్ యూనిట్లు), 16వ తేదీన 14475 మెగావాట్లు (272.356 మిలియన్ యూనిట్లు), 17వ తేదీన 11464 మెగావాట్లు (219.857 మిలియన్ యూనిట్లు), 18వ తేదీన 12043 మెగావాట్లు (222.509 మిలియన్ యూనిట్లు), 19వ తేదీన 9468 మెగావాట్లు (186.027 మిలియన్ యూనిట్లు) మేర విద్యుత్ వినియోగం రికార్డుయింది.

## ఓపెన్ యాక్సెస్ కొనుగోలుపై సర్‌చార్జి

**తెలంగాణ డిస్కంల ప్రతిపాదనకు ఇఆర్సీ ఆమోదం**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఏప్రిల్ నెల నుండి ప్రారంభం కాబోతున్న 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో స్వేచ్ఛాయుత (ఓపెన్‌యాక్సెస్) విధానంలో కొనుగోలు చేసే వినియోగదారుల నుండి అదనపు సర్‌ఛార్జి వసూలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ వంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ఈఆర్సీ) ఆమోదం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఈ ప్రతిపాదనకు అనుమతినిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన రేటులో విద్యుత్ నియంత్రణ కమిషన్ కోత పెట్టింది.

బహిరంగ మార్కెట్‌లో స్వేచ్ఛాయుత విధానంలో విద్యుత్ కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు సర్‌ఛార్జి కింద కిలోవాట్‌కు 9.86 రూపాయల చొప్పున వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. అయితే విద్యుత్ నియంత్రణ కమిషన్ మాత్రం కిలోవాట్‌కు 39 పైసల చొప్పున అదనపు సర్‌ఛార్జిని వసూలు చేసేందుకు అనుమతినిచ్చింది. తమ వద్ద కాకుండా బయటి విద్యుత్ కేంద్రాల నుండి వినియోగదారులు కరెంటు కొనుగోలు చేస్తే తమకు కలిగే నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు సర్ చార్జి కింద 9.86 రూపాయలను వసూలుకు అంగీకారం తెలపాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనల కోరాయి. అలాగే అలాగే నిర్ధిష్ట సామర్థ్యం విషయంలో ఫిక్సెడ్ చార్జీల కింద కోటి రూపాయల వరకూ 50.45 రూపాయలు ప్రతిపాదించగా 41.93 రూపాయలు, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చార్జీల కింద కిలోవాట్‌కు 1.84 రూపాయలను ప్రతిపాదించగా, 87 పైసలకు, బహిరంగ మార్కెట్‌లో 1970.66 మిలియన్ యూనిట్లు కొనుగోలుకు విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదం తెలిపింది.

## సిఎంఆర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం

- సేకరణకు ఎఫ్‌సిఐ సంపూర్ణ సహకారం అందించాలి
- యాసంగి ధాన్యం సేకరణలో భారత్‌లో నం.1 తెలంగాణ
- సివిల్ సప్లై ఐవిఆర్‌ఎస్ నెంబరు. 79975 12345 ప్రారంభం
- యాసంగి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్ష




**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ దార్శనికతతో దేశానికి అన్నపూర్ణగా తెలంగాణను మలిచి రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటి వరకు రైతాంగానికి 1.21 కోట్ల ధాన్యం సేకరణ ద్వారా అందజేసినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. యాసంగి ధాన్యం సేకరణలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. సోమవారం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎఫ్‌సిఐ ఉన్నతాధికారులు, కంటైనర్ కార్పొరేషన్ ఇడి, పౌర సరఫరాల డిసిఎస్‌ఓలు, డిఎంలతో ఎంసిహెచ్‌ఆర్‌డిలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం కెసిఆర్ కృషి, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, ఎమ్మెస్పీతో ధాన్యం సేకరణ తదితర రైతు అనుకూల విధానాలతో దేశంలోనే యాసంగి ధాన్యం సేకరణలో మొదటి స్థాయిలో నిలిచామన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే యాసంగి ధాన్యం సేకరణకు సమాయత్తం అవ్వాలని అధికారులకు సూచించారు. కరోనా వంటి సంక్షోభంలోనూ 92లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కృషి చేసిన అధికారులను అభినందిస్తూనే అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల గుర్తింపు, జియోట్యాగింగ్, రవాణా, మిల్లర్ల అనుసంధాం, గన్నీలు, ప్యాడీక్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు, టార్పాలిన్లు తదితర అన్ని వనరులను సంపూర్ణంగా సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఎఫ్‌సిఐ ఉన్నతాధికారులతో సిఎంఆర్ అందించడానికి సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నామని తెలిపిన మంత్రి, గోడౌన్ స్పేష్‌తోపాటు ర్యాక్ మూమెంట్, మిల్లు ట్యాగింగ్ రీసివింగ్ గోడౌన్స్‌లో యాక్సెప్టెనీ మిషన్లను పెంచడం, హమాలీల కొరత లేకుండా చూడటం వంటి చర్యల్ని తీసుకుని ప్రతిరోజు అత్యధికంగా ఎసీకేలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయం తక్కువ ఉన్నందున సమస్య పరిష్కారం కాకపోతే స్థానిక ఎఫ్‌సిఐ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని సిఎంఆర్ గడువు పెంచాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాలకు అనుగుణంగా కొనుగోలు ఏర్పాట్లు చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాని, దీన్ని సిఎం కెసిఆర్ ఆమోదానికి పంపుతామన్నారు.

పౌర సరఫరాల శాఖకు సంబందించిన సేవలను పౌరులకు మరింత చేరువ చేసేందుకు ఐవిఆర్‌ఎస్ నెంబరు 79975 12345ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. వీటి ద్వారా కొత్త ఎస్‌ఎస్‌సి కార్డుల సమస్యలు, పోర్టబులిటీకి వీలుకలుగుతుందన్నారు. ఈ అప్లికేషన్ రూపకల్పనలో కృషి చేసిన ఎన్‌ఐసి ఉద్యోగులను అభినందించి మెరిట్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సమావేశంలో మంత్రి గంగులతోపాటు సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కమిషనర్ అనిల్‌కుమార్, ఎఫ్‌సిఐ డిజిఎం కిరణ్‌కుమార్, కంక్వేర్, శేషగిరరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెటారైజియమ్ పురుగుమందుపై బ్యాన్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** మెస్సర్స్ టి స్టేన్స్ అండ్ కంపెనీ లిమిటెడ్‌చే ఉత్పత్తి చేయబడన మెటారైజియమ్ అనైస్లోప్లియె అనే క్రిమి సంహారిక పురుగు మందును బ్యాన్ చేసినట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో బ్యాచ్ నెంబరు బిఎం08కు సంబంధించి మెటారైజియమ్ అనైస్లోప్లియె అనే పురుగు మందును హైదరాబాద్ మలక్‌పేట్‌లోని జీవరసాయన పురుగు మందుల పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని పేర్కొంది. ఈ నేపధ్యంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన టి స్టేన్స్ అండ్ కంపెనీ లిమిటెడ్‌చే ఉత్పత్తి చేయబడని మెటారైజియమ్ అనైస్లోప్టియె అనే పురుగు మందును అమ్మడం, నిల్వ చేయడాన్ని నిలిపివేయడం జరిగిందని, దీన్ని రైతులు గమనించాలని తెలిపింది.

## 365 ఎలక్ట్రికల్ చార్జింగ్ స్టేషన్‌లు ఉన్నాయి

**రాజ్యసభలో డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు**

**కేంద్రమంత్రి కృష్ణపాల్ సమాధానం**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రాలు సైతం బ్యాటరీ వాహనాలపై టాక్స్ కూడా తగ్గించాలని కేంద్రం నుంచి రిక్వెస్ట్ చేసినట్లు కేంద్ర మంత్రి కృష్ణపాల్ గుర్జర్ సమాధానం ఇచ్చారు. ఈ మేరకు రాజ్యాసభలో ఎంపి డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 365 పబ్లిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ చార్జింగ్ స్టేషలు ఉన్నాయని తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల పెరగడం వల్ల రూ.15000 కిలోవాట్ల విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. గతంలో 10వేల కిలోవాట్లుగా ఉండేదని తెలిపారు. మే 12, 2021 నుంచి ప్రొడక్షన్ లింక్ట్ ఇన్సెంటీవ్ స్కీంను అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ తయారీలో ఇవ్వడం ద్వారా బ్యాటరీ ధరల తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా ఎలక్ట్రికల్ వాహనాల ధరల సైతం తగ్గుతయాని కేంద్ర మంత్రి తెలిపారు.

ఎలక్ట్రిక్ వాహనాలపై జిఎస్‌టిని 12 శాతం నుంచి 5శాతానికి తగ్గించామని, అదేవిధంగా చార్జింగ్ స్టేషన్‌లపై కూడా 12శాతం నుంచి 5శాతం తగ్గించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ఎలక్ట్రికల్ వాహనాలపై బ్యాటరీ ద్వారా నడిచే వాహనాలపై జాతీయ రాహదారులపై సుంకం తగ్గించినట్లు, పర్మిట్ రిక్వైర్‌మెంట్ కూడా తగ్గించినట్లు, గ్రీన్‌పేట్లు ఇస్తున్నామన్నారు.

## బిజెపి ప్రభుత్వ హయాంలో కుప్పకూలిన వ్యవసాయం

**కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయం కుప్పకూలిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి మండిపడ్డారు. సోమ వారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులకు భరోసా ఇచ్చేందుకు 12 హామీలను రాయ్‌పూర్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించిందన్నారు ఎమ్మెస్పీపై ఇంత వరకు బిజెపి ప్రభుత్వం భరోసా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోరి వచ్చిన తరువాత ఎమ్మెస్పీ ఇస్తామని హామి ఇచ్చిందన్నారు. ఫసల్ భీమా యోజన నిరుపయోగంగా మారిందన్నారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామిలు ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్తామన్నారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ, రెవెన్యూ శాఖలు కలిసి అంచనా వేయాలన్నారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దాదాపు రూ.1200-1300కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిపై తమకు నమ్మకం లేదన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలు పడిన ప్రాంతాన్ని వ్యవసాయంశాఖ మంత్రి పరిశీలించినా రూపాయి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో పంట నష్టపరిహారం గత తొమ్మిది సంవత్సరాలలలో ఎప్పుడు ఇవ్వలేదన్నారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నాయని బిఆర్ఎస్ నేతలు ఊళ్లలో తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ ఎత్తేసారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతుల ఇళ్లను బ్యాంకు అధికారులు జప్తు చేస్తున్నారన్నారు.

## ఢిల్లీ మద్యం కుంభకోణం..

## రామచంద్రపిళ్లైకి రిమాండు

**సిసోడియా బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ**

**వైఎస్సార్సీ ఎంపి మాగుంటకు ఇడి తాఖీదులు**

**నేడు విచారణకు రావాలని ఆదేశం**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. పిళ్లై కస్టడీ సోమవారంతో ముగియడంతో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి జుడిషియల్ కస్టడీకి తరలించాలని న్యాయమూర్తిని కోరారు. ఈడీ వినతిని పరిశీలించిన న్యాయమూర్తి పిళ్లైని రెండు వారాల రిమాండుకు తరలిస్తూ ఆదేశాలు ఇచ్చారు. దీని తరువాత ఈడీ అధికారులు పిళ్లైని తీహార్ జైలుకు తర లించారు. కాగా ఇదే కేసులో తీహార్ జైల్లో రిమాండులో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం నాడు మరో రెం డు వారాల రిమాండు పొడిగించింది. సిసోడియా రిమాండు సోమవారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన రిమాండును పొడిగించాలని కోర్టును కోరగా న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారు. కాగా సిసోడియా దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో మంగళవారం విచారణ జరగనుంది. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి ఈడీ అధికారులు ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈడీ అధికారులు సోమవారం నాడు తాఖీదులు జారీచేశారు. మంగళవా రం నాడు విచారణకు రావాలని అందులో ఆదేశించారు. వాస్తవానికి శనివారం నాడు మాగుంట విచారణకు హాజరు కావాల్సి వుండగా ఆయన రాలేదు. దీంతో ఈడీ అధికారులు సోమవారం నాడు మాగుంటకు మళ్లీ నోటీసులు ఇచ్చారు.

## స్మార్ట్ సిటీస్ కింద వరంగల్, కరీంగనర్‌కు కేంద్రం రూ.441 కోట్లు విడుదల

**కేంద్రమంత్రి కౌశల్ కిశోర్**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** స్మార్ట్ సిటీస్ మిషన్ పథకం కింద గ్రేటర్ వరంగల్, కరీంనగర్‌లకు రూ.441 కోట్లు కేంద్ర నుంచి విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి కౌశల్ కిశోర్ వెల్లడించారు. రూ.326 కోట్ల రూపాయల రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కింద విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. మొత్తం రూ.692 కోట్ల రూపాయలు స్మార్ట్ సిటీస్ కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు జూన్ 25, 2015లో స్మార్ట్‌సిటీస్ మిషన్ పథకం ప్రారంభమైందన్నారు. దేశ వ్యాప్తంగా 100 స్మార్ట్ సిటీలను గుర్తించగా, తెలంగాణ నుంచి కరీంనగర్, గ్రేటర్ వరంగల్‌లు ఈ పథకం కింద ఎంపిక అయ్యాయన్నారు. మార్చి 03, 2023 నాటికి దేశ వ్యాప్తంగా స్మార్ట్‌సిటీస్ పథకంలో రూ.37456కోట్లు విడుదల చేసినట్లు, మ్యాచింగ్ గ్రాంట్లు రూ.32229కోట్లు ఇచ్చాయన్నారు. మొత్తం రూ.59,791 కోట్ల రూపాయల నిధులు ఖర్చు జరిగినట్లు వెల్లడించారు. జూన్ 2023 వరకు స్మార్ట్ సిటీస్ పనులు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టినట్లు తెలిపారు.

# అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ లేఖ**



**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం తీవ్రంగా దెబ్బతిన్నదని, దాదాపు 13 జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని, ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవాలని సిఎం కెసిఆర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. యాసంగిలో 73లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయన్నారు. వీటిలో 55లక్షల ఎకరాల్లో, 6.5 లక్షల ఎకరాల్లో మక్క, 3.65 లక్షల ఎకరాల్లో శనగ, 2.5 లక్షల ఎకరాల్లో పల్లి సాగు జరిగిందని, అ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇకమిర్చి,మామిడి రైతుల కష్టాలు చెప్పలనవి కాదన్నారు. 40వేల ఎకరాల్లో మామిడి పంట దెబ్బతిన్నదన్నారు. మామిడి పంట నిర్వహణలో 65 శాతం మంది కౌలు రైతులే, వేలాది ఎకరాల్లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పంటనష్టం తేల్చే విషయంలో రాష్ట్రంలో ప్రభుత్వ చర్యలు చాలా ఉదాసీనంగా ఉన్నాయని, మంత్రులు బృందం కేవలం వికారాబాద్‌లలోనే పర్యటించడంరైతుల పట్ల మీ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రభుత్వం యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్రానికి వర్తింపచేస్తే రైతులకు వెంటనే పరిహారం అందించే వీలుండేదన్నారు.కేంద్రానికి పేరుస్తుందనే సాకుతో ఈ పథకాన్ని రాష్ట్రానికి వర్తింపచేయకపోవడం వల్ల తెలంగాణ రైతాంగానికి తీరని నష్టం చేశారన్నారు. ప్రత్యామ్యాయ పంటల భీమా పథకాన్ని తీసుకువస్తామన్న మీ హామి గత నాలుగేళ్లుగా అటకెక్కింది. మీ నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి రైతులు నష్టపోతూనే ఉన్నారని లేఖలో పేర్కొన్నారు.

గతంతో పోల్చినప్పుడు ఈయేడాది పంటల దిగుబడి బాగా తగ్గినట్లు తెలుస్తుందన్నారు. పెట్టుబడి వ్యయం బాగా పెరగడమే దీనికి ముఖ్యమైన కారణం అన్నారు. రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరాలో వైలఫ్యం, కౌలు రైతులకు ఎటువంటి ఆర్థిక భరోసా లేకపోవడం వల్లే రైతాంగ ఇంతటి దుస్థితి ఎదుర్కొంటుందన్నారు. వ్యవసాయం రంగం పట్ల మాటలే తప్ప చేతల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమి కనిపించడం లేదన్నారు.ప్రస్తుతం సంభవించిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటల విస్తీర్ణం రైతుల పరిస్థితులతో అంచనా వేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. కమిటీలు, సర్వేలు, నివేదికల పేరుతో తాత్సారం చేయకుండా అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకుయుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారంచెల్లించాలని లేఖలో పేర్కొన్నారు.

విత్తనాల నుంచి పంట చేతికొచ్చి, మార్కెటింగ్ వరకు రైతుకువెన్నెంటి ఉంటూ ప్రోత్సాహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ప్రధానమన్నంతి నరేంద్రమోడి పదేపదే ప్రకటిస్తున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ స్ఫూర్తిని ప్రదర్శించడం లేదన్నారు. కేవలం రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. రైతు బంధు అందక భూమి సేద్యం చేస్తూ చితికిపోతున్న 14లక్షల మంది కౌలురైతులకు ఆదుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. కౌలు రైతుల విషయంలో మీ ప్రభుత్వం నిర్లిప్తత, నిర్లక్ష్యం తీవ్ర ఆక్షేపణీయం అన్నారు. ఇప్పటికైనా కౌలురైతుల విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామని లేఖలో పేర్కొన్నారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరిత్యాల మూలంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణమే సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలులోకి తేవాలని బిజెపి శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు లేఖ పేర్కొన్నారు.

## సిట్ విచారణకు భయపడే ప్రసక్తే లేదు

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..**

**మీరు సిద్ధమైతే ఆధారాలు సమర్పించేందుకు సిద్ధం**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసులో సిట్ నోటీసులు జారీ పేరుతో ప్రతిపక్ష పార్టీల నేతల నోరు నొక్కేసే కుట్రలు ముఖ్యమంత్రి కెసిఆర్ తెరదీశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సం జయ్‌కుమార్ అన్నా రు. కుట్రకు కారకు లైన వారిని వదిలేసి ప్రతిపక్షాలకు నోటీ సులు ఇవ్వ డం సిగ్గుచేటు అన్నా రు. సిట్ నోటీసు లకు, విచార ణకు భయపడే ప్రసక్తే లేదన్నారు.

నోటీ సుల పేరుతో ప్రతిపక్షాలను దాడులు, నిషేది పేరుతో ప్రశ్నించే మీడియా సంస్థల గొంతును అణచివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇదే పంథాతో రెచ్చిపోయిన హిట్లర్, ఇందిరాగాంధీ వంటి నియంతలనే మట్టికరిపించిన చరిత్ర ప్రజలకు ఉందన్నారు. కెసిఆర్ సర్కార్‌కు సైతం అదే గతి పడతనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆధారాలు సమర్పించాలని కోరేం దుకు సిట్ నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. అదే నిజమైతే సిట్‌కు నిబద్ధత ఉంటే పేపర్ లీకేజీ కుట్ర వెనుక బండి సంయ్ పాత్ర ఉన్నట్లు కెసిఆర్ కొడుకు నాపై ఆరోప ణలు చేశారన్నారు. ఆ ఆరోపణలకు సంబం ధించి ఆధారాలు సమర్పించాలని కెసిఆర్ కొడుకుకు నోటీసులు జారీ చేసే దమ్ము సిట్ ఉందా? ఆయనను పిలిచి విచారించే ధైర్యముందా అంటూ ప్రశ్నించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే పేపర్ లీకేజీ కుట్రదారుల బండారం బయటపడే అవకాశం ఉందని, అదే జరిగితే తన కొడుకుతో సహా పలువురు బిఆర్‌ఎస్ నేతలు జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని గ్రహించిన కెసిఆర్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు వెనకంజు వేస్తున్నారన్నారు. కెసిఆర్ కొడుకు తప్పు చేయలేదని భావిస్తే తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అప్పుడు తమవద్దనున్న సమాచారాన్ని అందించేందుకు సిద్ధమన్నారు.

## అంగన్‌వాడీల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** జీవో నంబర్1ను రద్దుచేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ టీడీపీ ,వామపక్షపార్టీలు సోమవారం ఛలో విజయివాడ పిలుపు నిచ్చాయి.దాంతో ముందుగానే అప్రమత్తమైన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలివస్తున్న వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలను అరెస్ట్‌చేసి ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లుకు తరలించారు.దీంతో వివిధ పోలీసు స్టేషన్‌లో పోలీసుల అదుపులో అంగన్‌వాడీ కార్యకర్తలు బిగ్గరగా నినాదాలు చేస్తూ ఆందోళన చేసారు.సీఎంఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్‌బాబురావు ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయు పిలుపు మేరకు ఆందోళనకు వస్తున్న మహిళలను దౌర్జన్యంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. పెత్తందారులపై యుద్ధమంటూ పేద మహిళ అంగన్‌వాడీలపై ప్రభుత్వం యుద్ధం చేస్తోందన్నారు.ముందస్తు అనుమతి కోరినా,ధర్నాకు అనుమతి ఇవ్వకుండా వచ్చిన వారిని వచ్చినట్లు విచక్షణారహితంఆ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.అంగన్‌వాడీలు న్యాయమైన కోర్కెటు పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంగన్‌వాడీల కోర్కెలపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయాలని సీఎం తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని బాబురావు అన్నారు.

# పేపర్ లీక్ ప్రకంపనలతో వేడెక్కుతున్న జగిత్యాల

## టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపణలు ప్రధాన కారణం

## అందరి దృష్టి జగిత్యాల జిల్లా పైనే




నిందితుడి ఇల్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉద్యమాల గడ్డ అయిన జగిత్యాల జిల్లా ఎందులోను తక్కువగా లేనట్టుగా రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న టిపిఎస్సిపిఎస్సి పేపర్ లీక్ వ్యవహారం లోను ప్రధాన పాత్ర,సూత్రదారులుగా జగిత్యాల జిల్లా వాసులు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిఎస్సీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీల వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాజశేఖర్‌రెడ్డి ఎ-2 నిందితుడిగా ఉండటంతో జగిత్యాల జిల్లా తెరపైకి ఎక్కింది.అంతే కాకుండా రాజకీయ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో పాటు,టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా మల్యాల మండలం నుండి వందలాది మంది గ్రూప్ 1 లో ఉన్నత మార్కులు సాధించారని అందుకు కారణం మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన మంత్రి పిఎ ఉండట మేనని,వందలాది మంది గ్రూప్ 1లో అనేక మార్కులు సాధించారని పేర్కొంటున్నారు.దీంతో ఒక్కసారిగా జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలం రాష్ట్రంలోనే మారుమోగుతోంది.మల్యాల మండలానికి చెందిన మంత్రి పిఎ ఉండటంతోనే పలువురికి సహకరించడంతో అనేక మంది గ్రూప్ 1 లో అర్హత సాధించారని దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తా యనడం జిల్లాలో చర్చనీయాంశమైంది. అంతేకాకుండా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేపర్ లీక్‌తో మల్యాల మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయ కులకే గ్రూప్1 లో అర్హత సాధించారని ఆరోపించడం కూడా జిల్లాలో చర్చనీయాంశమైంది.దీంతో కాంగ్రెస్, బిజెపి నాయకులు ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై ఎ-2 నిందితుడిగా రాజశేఖర్ ఉండటం మంత్రి పిఏగా పోతా రం వాసి ఉండటంతో మల్యాల మండలానికి వందలాది మందికి గ్రూప్ 1లో అర్హత సాధించారని పూర్తి స్థాయిలో విచారణ చేయడంతోనే జగిత్యాల జిల్లా రోజురోజుకు వేడె క్కుతున్నది. దీంతో జగిత్యాల జిల్లాతో పాటు మల్యాల మండలంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపడు తున్నారు.గత రెండు మూడు రోజుల నుండి విజిలెన్స్ అధికారులు పేపర్ లీకేజితో ఎ-2 నిందుతుడిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి తాటిపల్లి గ్రామంలో అలాగే మంత్రి పిఎ పోతారం గ్రామంతో పాటు గ్రూప్ 1 ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను విజిలెన్స్ అధికారులు అన్ని విధాలుగా విచారణ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసమై రెండు సంవత్సరాల పైబడి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధిస్తామని తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తామని ఎంతో ఆశ పెట్టు కున్న నిరుద్యోగులు టిఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీక్ కావ డంతో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల రద్దు చేయడంతో నిరుద్యోగుల ఆశలు నిరాశలయ్యాయి.ఈ పేపర్ లీక్ వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల వాసులు ఉండడంతో,గతంలో 2016 నుండి ఇప్పటివరకు ఎవరెవరి పాత్ర ఉన్నదో తెలియడం లేదని,సిట్టింగ్ జడ్జి, సిబిఐతో పూర్తి విచారణ చేపడితేనే వాస్తవాలు బయటకు వస్తాయని బిజెపి,కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పదేపదే తెలుపడంతో టిఎస్పీఎస్సీలో ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే బాధ్యులవుతారా ? ఉద్యోగులు బాధ్యులవుతారో తెలియని పరిస్థితి ఉన్నదని జగిత్యాల జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు..

≫ కేసు విచారణలో భాగంగా ఇ ప్పటి వరకు సిట్ అధికారులు నిందితులను 20 గంటల వరకు విచారించి పలు అంశాలపై వివరాలు సేకరించారు. ఇదే సమయంలో కమిషన్ కార్యాలయంలో నింది తులు హ్యాక్ చేసిన కంప్యూటర్‌ను, ప్రశ్నా పత్రాలను దొంగిలించిన కంప్యూటర్‌ను జప్తు చేశారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. దీంతో పాటు అందరు నిందితుల సెల్‌ఫోన్‌లను జప్తు చేసి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. కాగా ఈ కేసులో సోమవారం నాటి విచారణలో సిట్ అధికారులు మరిన్ని వివరాలు సేకరించారని సమాచారం. రాజశేఖర్, ప్రవీణ్, రేణుకలు పక్కాగా వ్యవహరిం చి ఈ స్కాంకు తెరలేపినట్లు ఈడీ ఆధారాలు సేకరించిందని సమాచారం. కాగా ఈ కేసులో నిందితుల విచారణ మ రో మూడు రోజులు కొనసాగనుంది. ఆ తరువాత నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. మరోవైపు ఈ కేసులో సోమవారం నాడు రెండు కీలక పరి ణామాలు చోటుచేసుకున్నాయి. ఇందులో మొదటిది ఈ కేసులో సూత్రధారిగా వున్న రాజశేఖర్ సతీమణి సుచరిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ తన భర్తపై సిట్ పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. తన భర్తకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని, దీనిపై వెంటనే అడ్వకేట్ కమిషన్ నియమించాలని, వెంటనే మ ధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. సుచరిత పిటిషన్‌పై స్పందించిన సర్కారు న్యాయవాది అలాంటిదేమి లేదని, నిందితులను జైలు నుంచి సిట్ కార్యాలయానికి తరలించినపుడు వైద్య పరీక్షలు చేయించామని, తిరిగి కస్టడీ ముగిసిన తరువాత మరోసారి పరీక్షలు చేయిస్తామని, ఈ ప్రక్రియ అంతా నాంపల్లి కోర్టు ఆదేశానుసారం జరుగుతుందని తెలిపారు. ఈ వాదనలను సుచరిత తరపు న్యాయవాది విబేధించారు. దీనిపై జోక్యం చేసుకున్న హైకోర్టు ఈ విషయంలో మధ్య ంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని, మీకు ఏమైనా అభ్యంతరాలు వుంటే నాంపల్లి కోర్టులో వేరుగా పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొంది. రాజశేఖర్ సతీమణి సుచ రిత హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో సిట్ అధికారులు అందరు నిందితులకు సోమవారం సాయంత్రం అత్యవసరంగా వైద్య పరీక్షలు చేయించారు. కోఠి లోని సర్కారు ఆసుపత్రిలో వీరికి వైద్య పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో అందరు ఆరోగ్యంగా వున్నట్లు తేలిందని సమాచారం.

### పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి తాఖీదులు

**టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై కాంగ్రెస్ పార్టీ, నిరుద్యోగులు హైకోర్టులో పిటిషన్:** ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంకు సంబంధించి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సిట్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ స్కాంలో కెటిఆర్ పిఎ తిరుపతి హస్తం వున్నట్లు రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియాతో ఆరోపించడం తెలిసిందే. దీనిపై స్పందించిన సిట్ అధికారులు రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేయడంతో పాటు ఇందుకు తగిన ఆధారాలు సమర్పించాలని కోరారు. బంజారాహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చిన సిట్ అధికారులు ఆయన ఇంట్లో లేక పోవడంతో ఇంటికి నోటీసులు అంటించారు. కాగా తనకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడం ఊహించిందేనని రేవంత్ రెడ్డి ఆదిలాబాద్‌లో సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. తనకు ఇప్పటి వరకు సిట్ నుంచి ఎలాంటి తాఖీదులు అందలేదని, అందితే కచ్చితంగా స్పంది స్తానని తన వద్ద వున్న ఆధారాలు ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కేసులో మంత్రి కెటిఆర్‌కు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కెటిఆర్‌ను విచారణకు పిలవాలని, సిట్ అధి కారులకు ఈ విషయంలో ధైర్యం వుందా? అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అన్ని విషయాలను నిగ్గు తేల్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తరపున హైకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు కొందరు నిరుద్యోగులు కూడా ఇదే అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరగనుంది. వాస్తవానికి సోమవారందీనిపై విచారణ జరగాల్సి వున్నా దీనిని వాయిదా వేయా లని కాంగ్రెస్‌నాయకులు కోరడంతో స్పందించిన హైకోర్టు వారి వినతిని మన్నించింది.

# 25 నుంచి సిపిఐ ప్రజా పోరు యాత్ర

- బయ్యారం నుంచి ఖాజీపేట వరకు కొనసాగింపు
- ఏప్రిల్ 9న సీపీఎంతో కలిసి ఉమ్మడి సభ
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** పునర్విభజన చట్టాల హామీల అమలు కోరుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఈ నెల 25 నుంచి ప్రజా పోరు యాత్రను చేపట్టనుంది. బయ్యారం నుంచి ఈ యాత్రను చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి కూనంనేని సోమవారం ముగ్ధూమ్ భవన్‌లో మీడయాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ఈ నెల 25 నుంచి ప్రజా పోరు యాత్ర పేరుతో పాదయాత్రను చేపడుతున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మొత్తం 12 రోజులు 770 కిలోమీటర్లపాటు పాదయాత్ర సాగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు పునర్విభజన చట్టంలోని హామీలను అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని సాంబశివరావు విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను స్థాపించాలని, ఖాజీపేటలో రైల్వే పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని , బొగ్గు గనుల ప్రైవేటుకరణ నిలిపివేయాలనే డిమాండ్లతో పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో పాదయాత్రను నిర్వహి స్తున్నట్టు తెలిపారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3 గంటలకు బయ్యారంలో పాదయాత్ర సందర్భంగా బహిరంగ సభను నిర్వహించనున్నట్టు కూనంనేని తెలిపారు. ఏప్రిల్5న హన్మకొండలోని కుడా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభతో ముగింపు చేయనున్నట్టు చెప్పారు. సీపీఐ, సీపీఎం మరింత కలసికట్టుగా కార్యాచరణతో పనిచేయాలని.. ఎన్నికల్లోనూ ఖచ్చితంగా కలిసి ఉండాలని నిర్ణయించినట్టు కూనంనేని తెలిపారు.అందులో భాగంగానే ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సీపీఐ, సీపీఎంల మండల పార్టీ నాయకుల నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఉమ్మడి సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇలా నిర్వహించడం ఇదే తొలిసారి అని సాంబశివరావు తెలిపారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 పేపర్ లీకేజీ వ్యవహారంలో ఛైర్మన్‌జనార్థన్‌రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని కూనంనేని సాం బశివరావు డిమాండ్ చేశారు. పరీక్షను రద్దు చేయడం సంతోషకరమైన ప్పటికీ జరిగిన దానికి నైతిక బాధ్యత వహించి పొరపాటు అని చెప్పాలని కోరారు.

### ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్షాల భేటీకి

# బిఆర్ఎస్, ఎస్‌పి డుమ్మా

### హాజరైన ఆప్, ఆర్‌జెడి, జెడి(యు),ఎన్‌సిపి, వామపక్షాలు

**న్యూఢిల్లీ, మార్చి 20:**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు చెందిన పార్ల మెంట్ చాంబర్‌లో సోమవారం జరిగిన ప్రతిపక్ష పార్టీల సమావేశానికి బిఆర్



ఎస్, సమాజవాదీపార్టీలు డుమ్మా కొట్టాయి. అయితే, ఈ రెండు పార్టీలు ఆ తర్వాత ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నాయి. టిఎంసి ఇప్పటికే కాంగ్రెస్‌కు దూరంగా ఉంటుండగా, ఆప్ తరఫున ప్రతి పక్షాల భేటీకి హాజరయ్యారు. ఖర్గే చాంబర్‌లో హాజరైన వారిలో డిఎంకె, ఆర్‌జెడి,సిపిఐ(ఎం), సిపిఐ,ఎన్‌సిపి, జెడి(యు), ఐయుఎంఎల్, శివసేన (ఉద్ధవ్),జెకెఎన్‌సి,ఎండిఎంకె, ఆర్ఎస్‌పి,కేరళ కాంగ్రెస్, జెవిసికె పార్టీల నేతలున్నారు. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఉభయసభలు వరుసగా వాయిదా పడుతున్న విషయం తెలిసిందే. లండన్‌లో చేసిన వ్యాఖ్యలకు రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి పట్టుపడుతుండగా, అదానీ..హిండెన్‌బర్గ్ వ్యవహారంలో సంయుక్త పార్ల మెంటరీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదాల మధ్య ఎలాంటి చర్చలు జరగకుండానే ఉభయసభలూ వాయిదా పడుతున్నాయి.

**అనుమతిస్తే నేడు వివరణ ఇవ్వనున్న రాహుల్:** లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడేందుకు మంగళవారం సమయం ఇవ్వాలని కోరామని ఖర్గే తెలిపారు. ఒక వేళ స్పీకర్ అనుమతిస్తే రాహుల్ మాట్లాడతారని ఖర్గే అన్నారు. గతవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసిన రాహుల్..తాను లండన్‌లో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరారు. ఈ నెల ప్రారంభంలో లండన్‌లోని ఓ వేదికపై ప్రసంగిస్తూ.. దేశంలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోందని రాహుల్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని రాహుల్ ఆహ్వానించారని బిజెపి విమర్శిస్తోంది. రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తోంది.

# పెండింగ్ బిల్లులపై కేంద్రానికి నోటీసులు ఇస్తామన్న సుప్రీంకోర్టు

## నోటీసులు జారీ చేయవద్దని కోర్టుకు విన్నవించిన తుషార్ మెహతా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ నడుస్తోంది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదిం చకుండా... గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తొక్కిపెట్టారంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం మరోసారి విచారణ జరిగింది. పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం... ఈ కేసులో గవర్నర్‌కు నోటీసు ఇచ్చేందుకు నిరాకరించింది. కేంద్ర ప్రభు త్వానికి నోటీసులు ఇస్తామని వ్యాఖ్యా నించింది. గవర్నర్ తరఫున స్పం దించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా... శాసనసభ ఆమోదించిన బిల్లు లు... ఈమధ్యే రాజ్‌భవన్‌కు వచ్చాయని, బిల్లుల ఆమోదంపై పురోగతి తెలు సుకొని చెబుతానని, నోటీసులు జారీ చేయవద్దని సుప్రీంకోర్టుకు విన్నవిం చారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు విన్న న్యాయస్థానం... విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది. ఉభయ సభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించకుండా పెం డింగ్‌లో పెట్టారంటూ ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి 7 బిల్లులు... ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆమోదించుకున్న 3 బిల్లులు కలిపి మొత్తం 10 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్ పెండింగ్‌లో పెట్టారంటూ రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజ్‌భవన్ తీరు వల్ల ప్రజా ప్రభుత్వం చట్టసభల ద్వారా తీసుకొన్న నిర్ణయాలు అమలుకు నోచుకోవడం లేదని,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయని 194 పేజీల పిటిషన్‌లో తెలిపింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం చట్ట సభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. 163వ ఆర్టికల్ ప్రకారం ముఖ్యమంత్రి నేతృత్వంలోని కేబినెట్ సలహా మేరకు గవర్నర్ విధులు నిర్వహించాలి తప్ప... సొంతంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదని తెలిపింది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ షంషేర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని వివరించారు. ఈ క్రమంలోనే చాలా కాలంగా గవర్నర్ వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాలనకు విఘాతం కలుగు తోందని... విధిలేని పరిస్థితుల్లో సుప్రీంకోర్టును ఆశ్రయించామని ప్రభుత్వం తెలిపింది. బిల్లుల ఆవశ్యకతను రాష్ట్ర మంత్రులు గవర్నర్‌కు వివరించారని... త్వరలోనే బిల్లులకు ఆమోద ముద్ర వేస్తామని గవర్నర్ మంత్రులకు హామీ ఇచ్చారని వివరించింది. అయినప్పటికీ గవర్నర్ ఆమోదించకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను వెంటనే విచారణ జరపాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. ప్రభుత్వం తరఫున న్యాయవాది దుష్యంత్ దవే సీజేఐ ధర్మాసనాన్ని కోరారు. ముఖ్యమైన 10 బిల్లులను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దీర్ఘకాలంగా పెం డింగ్‌లో పెట్టారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను 27కు వాయిదా వేసింది.

# స్కామ్‌ల ఘనత బాబుదే

## స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలకపాత్ర ఆయనదే

## 371 కోట్లు హారతి కర్పూరం చేయడం అన్యాయం

## ఎపిలో మొదలై విదేశాలకు పాకిన స్కాం: ఎపి సిఎం జగన్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత నిపుణతతో ప్రభుత్వ, ప్రజల సొమ్మును దోచుకోవడం విపక్షనేత చంద్రబాబు అని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంటు కుంభకోణం రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కీలకంగా వ్యవహరించిన సూత్రదారి చంద్రబాబు అన్నారు. నమ్మిన జనాన్ని,అయిన వాళ్లని మోసగించడంలో ఆయన ఆరితేరిపోయా రన్నారు. శాసనసభలో సోమవారం స్కిల్ డెవలప్ మెంట్ స్కాంపై జరిగిన చర్చలో సిఎం జగన్ ఉద్వేగంతో మాట్లాడుతూ స్కిల్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా దోచుకుందన్నారు.డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతి పెద్దస్కిల్ ఇదన్నారు.రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేసారు.ఈ డబ్బులను డొల్ల కంపెనీ ద్వారా మళ్లించారు.విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారన్నారు. పక్కా స్కిల్డ్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది అన్నారు.నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిఎం జగన్ మండిపడ్డారు.కేబినేట్‌లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేసారన్నారు.ఈ స్కామ్ ఎపిలో మొదలై విదేశాలకు పాకిం దన్నారు. విదేశాల నుంచి డొల్ల కంపెనీల ద్వారా తిరిగి సొమ్ము రాష్ట్రానికి వచ్చిం దన్నారు. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ.371కోట్లు కొట్టేశారన్నారు,.చంద్రబాబు ముఠా విజన్ ప్రకారం స్కామ్ చేసారన్నారు. దోచేసిన డబ్బు ఎలా జేబులోకి తెచ్చుకోవాలో బాబుకు తెలుసునన్నారు. ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏం చేయాలో బాబు పక్కాగా ప్లాన్ చేసాడన్నారు. ఇవన్నీ ఒక క్రిమినల్ మాత్రమే చేయగలడన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ స్కాం ఊపిరిపోసుకుందన్నారు.ఏదైనా ప్రాజెక్టు చేపడితే పూర్తి చర్చ జరగాలన్నారు.చంద్రబాబు టెండర్ల ప్రక్రియకుడా చేపట్టలేదన్నారు. లోపాయికారీ ఒప్పందంతో దోపిడికి పాల్పడ్డారన్నారు. సీమెన్స్ అనే ప్రైవేటు సంస్థ రూ.3వేలు కోట్లు ఇస్తోందని ప్రచారం చేసారన్నారు.ఒక్క ప్రైవేటు కంపెనీ ఎక్కడైనా రూ.మూడు వేలు గ్రాంట్ ఇస్తుందా? డీపీఆర్‌ను సైతం తయారు చేయించలేదన్నారు.సీమెన్స్ కంపెనీలోని వ్యక్తితో లాలూచిపడ్డారు. చంద్రబాబు అన్ని నిబంధనలను బేఖాతరు చేసారు.ఆయన చెప్పిందు వేదం అన్నట్లుగా ప్రవర్తించారు.

ఈ స్కామపై చంద్రబాబు అనుకూల మీడియా ఎందుకు ప్రస్తావించలేదన్నారు. స్కామ్ దత్తపుత్రుడు కుడా మౌనంగా ఉన్నాడన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానమన్నారు.ఎవరు రాయడం, ఎవడూ చూపడన్నారు. ఎవరు అడగడన్నారు. ఈ స్కామ్‌పై ఎందుకు ప్రభుత్వ ప్రతికూల ప్రసార మాధ్యమాలు ఎందుకు స్పందించాడన్నారు.ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు.మిగిలిన రూ.3వేలు కోట్లు సీమెన్స్ ఇస్తుందని ప్రచారం చేసారు.కేబినేట్ నిర్ణయం ఒప్పందానికి సంబంధం లేకుండా జీవో స్వరూపాన్ని మొత్తం మార్చేసారు. జీవో వేరే,ఒప్పందం వేరు అన్నారు.మరి సంతకాలు ఎలా చేసారన్నారు.ఈ ప్రాజెక్ట్ మొత్తంలో చంద్రబాబు కీలక పాత్ర అన్నారు. ఆరు క్లస్టరు ఏర్పాటు చేసామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామన్నారు.మిగిలిన రూ.3వేల కోట్లు సీమెన్ ఇస్తుందని జీవోలో చెప్పారు.90శాతం సీమెన్స్ 10శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు.

# ఢిల్లీకేపిటల్స్‌చేతిలో ముంబయి ఊహించని పరాజయం

## తొమ్మిది వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మారిజన్నే క్యాప్




**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ముంబయి ఇండియన్స్ రెండో ఓటమి చవిచూసింది. సోమవారం డివై పాటిల్ స్టేడియంలో ఢిల్లీ కేపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో సులువుగా విజయం సాధించింది. మ్యాచ్ లో 66 బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ కేపిటల్స్ విజయం సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన హర్మన్‌సేన ఢిల్లీ కేపిటల్స్ బౌలర్లధాటికి నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 109 పరుగులు మాత్రమే చేయగా లక్ష్యసాధనలో షెఫాలీవర్మ 15 బంతుల్లో 33 పరుగులు చేసింది. ఆరుఫోర్లు ఒక సిక్స్ ఆమెఖాతాలోకి వచ్చాయి. మెగ్‌లాన్నింగ్ 22 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. నాలుగు ఫోర్లు, ఒక సిక్స్‌ను కూడా ఆమె చేజిక్కించుకుంది. ఆలీస్ క్యాప్సీ 17 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఆమెసైతం ఒక ఫోర్‌తోపాటు ఐదు సిక్సర్లు బాదేసింది. ఢిల్లీకేపిటల్స్ చివరకు తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. షెఫాలీవర్మ వికెట్ హేలీమాథ్యూస్ ఛేదించింది. ఈ విజయంతో ఢిల్లీకేపిటల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. అంతకుముందు మారిజన్‌క్యాప్ నాలుగు, 13, రెండు పరుగులుచొప్పున చేసింది. శిఖాపాండే, జెస్ జొనాస్సెన్, అరుంధతిరెడ్డిలు విజృంభించడంతో ముంబయి బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. ఒదశలో ముంబయి జట్టు కనీసం వంద పరుగులు చేయడం కూడా కష్టంగానే పరిణమించింది. హర్మన్‌ప్రీత్‌కౌర్ 26 బంతుల్లో 23, మూడుఫోర్లుసాధించింది. పూజావస్త్రాకర్ 19 బంతుల్లో 26 పరుగులుచేస్తే ఇస్సీవాంగ్ 24 బంతుల్లో 23పరుగులు రాబట్టింది. అమన్ జ్యోత్‌కౌర్ 16 బంతుల్లో 19, పుణ్యమా అని ముంబయి ఇండియన్స్ 109 పరుగులవరకూ స్కోరును లాక్కెళ్లగలిగింది. యస్తికా భాటియా ఒకటి, హేలీ మాథ్యూస్ ఐదు, నాట్‌సీవర్‌బ్రంట్ పరుగులే లేకుండా విఫలం కాగా అమేలియా కేర్‌కూడా ఎనిమిదిపరుగులతోనిరాశపరిచింది. ఇక ఈమ్యాచ్‌లో మారిజాన్నేక్యాప్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. ఈసారిలక్ష్యఛేదనలో ఢిల్లీజట్టును ముంబయి ఇండియన్స్ ఎంత మాత్రం నిలువరించలేకపోయింది. బ్యాటర్లు ప్రారంభంనుంచే పరుగులు ర్యాలీ తీసారు. బౌలింగ్ ఎవరిదైనాసరే ఎడాపెడా పరుగులు బాదేశారు.

జట్టుస్కోరు 56 పరుగులవద్ద మాథ్యూస్ వేసిన 4.3 వ బంతికి షెఫాలీ స్టంపౌట్ అయింది. ముంబయి బౌలర్లలో సైకా ఇషాక్ రెండు ఓవర్లలో అత్యధికంగా 36 పరుగులు ఇచ్చింది. హెయిలీ మాత్యూస్ 27పరుగులకు ఒక వికెట్, వాంగ్ 20, బ్రంట్ 21 పరుగులు ఇచ్చారు. అదేవిధంగా ఢిల్లీ బౌలర్లలో మారిజాన్నేక్యాప్, శిఖా పాండే, జోనాసేన్, తలోరెండు వికెట్లు తీయగా అరుం ధతిరెడ్డి ఒక వికెట్‌తీసారు. ప్రారంభంనుంచే కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసిన ఢిల్లీ జట్టు ముంబయిని స్వల్పస్కోరుకే పరిమితంచేసింది.

# నేను తప్పు చేయలేదు, ఇది కేవలం రాజకీయ కుట్ర

## 11 గంటల్లో 14 ప్రశ్నలే, సింగిల్‌గానే అడిగారు: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** ఢిల్లీలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు 11 గంటల పాటు ఈడీ విచారణను ఎదుర్కొన కల్వకుంట్ల కవిత సిఎం కెసిఆర్ ఇంటికి చేరుకున్నారు. అనంతరం ఈడీ విచారణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ నేతలకు తెలియ జేసినట్లు సమాచారం. తనను 11 గంటల పాటు ఈడీ విచారించినప్పటికీ కేవలం 14 ప్రశ్నలను మాత్రమే అడిగిందని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణకు సహకరిస్తున్నప్పటికీ సహాయ నిరాకరణగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటి వరకు ఎవరితో కూడా ఈడీ అధికారులు తనతో కన్ఫ్రంట్ చేయలేదని, తనను సింగిల్‌గానే అడిగారని తెలిపారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్రకు సంబంధించి ఏ ఒక్క ఆధారం చూపలేకపోయారని, ఆధారాలు లేకుండా రాజకీయ ఒత్తిడిలో భాగంగానే ఈడీ అధికారులు విచారించారని వ్యాఖ్యానించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని ఇది కేవలం రాజకీయ కుట్ర అని ఈడీ అధికారుల ముందు ఆమె స్పష్టం చేశారని సమాచారం. రాజకీయ ఒత్తిడితో ఈడీ పారదర్శకత లోపించిందని ఇది రాజకీయ వేధింపుల్లో భాగమని పేర్కొన్నారు. ఈడీ అధికారుల విచారణలో కవితను ఈడీనే ఎదురు ప్రశ్నించినట్లుగా సమాచారం. నన్ను నిందితురాలుగా పిలిచారా? ఆమె అడగ్గా, కాదని అధికారులు సమా ధానం చెప్పినట్లు సమాచారం. తాను విచారణకు సంపూర్ణంగా సహకరి స్తానని, సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా ఇంత తొందరగా విచారించాల్సిన అవసరం ఏముందని కవిత ప్రశ్నించినట్లు సమాచారం. గత విచారణలో స్వాధీనం చేసుకున్న తన ఫోన్ పూర్తిగా చెక్ చేసుకోవచ్చని అధికారులకు స్పష్టం చేశారు.తాను ఫోన్ ధ్వంసం చేసినట్లు మీడియాకు లీకులు ఎవరు చెప్పారని ఈడీ అధికారులను కవిత ప్రశ్నించారు. బిజెపిలో చేరగా మరుగున పడ్డ హిమంతా బిశ్వశర్మ, సుజనా చౌదరి,నారాయణరాణె కేసులను కవిత ప్రస్తావించినట్లు సమాచారం. ఈడీ కార్యాలయానికి చేరుకున్న గంట వరకు కవిత వద్దకు ఈడీ అధికారులు రాలేదని సమాచారం. ఈడీ అధికారుల విచారణలో పారదర్శకత లేదని ఆమె ఆరోపించారు.

# నేడు లేదా రేపు సిఎం కెసిఆర్ జిల్లాల పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** వడగళ్ల వాన ప్రభావిత జిల్లాల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం లేదా బుధవారం పర్యటించనున్నారు. వడగళ్ల వాన వల్ల జరిగిన నష్టం వివరాలను తెప్పించాలని సంబంధిత జిల్లా మంత్రులను,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. రిపోర్టుల పరిశీలన తర్వాత నిర్ణయం తీసుకొని ఎక్కువ నష్టం వాటిల్లిన జిల్లాల పర్యటనకు సిఎం కెసిఆర్ బయలుదేరనున్నారు.

# పంట నష్టపోయిన రైతులను పరామర్శించండి

## బిఆర్ఎస్ నేతలు,ఎమ్మెల్యేలతో కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** పార్టీ ఆత్మీయ సమ్మే ళనాల్లో తెలంగాణ ప్రగతిని వివరించడంతో పాటు మోడీ ప్రభుత్వ వైఫల్యా లు, దేశ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాలను ప్రత్యే కంగా చర్చించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా అడ్డుకోవడం... ఇవ్వాల్సినవి ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టి రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. పార్టీ ఇన్‌చార్జీలు,పార్టీ ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులతో సోమవారం ఆయన ఢిల్లీ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. అకాల వర్షాల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న రైతులను స్థానిక వ్యవసాయ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించాలని.. నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని కెటిఆర్ సూచించారు. రైతు సోదరులకు ప్రస్తుతం ఉన్న ఇబ్బందికర పరిస్థితుల్లో వారికి భరోసా ఇచ్చేలా, విశ్వాసం కల్పించేలా వారితో మమేకం కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సూచన మేరకు పంచాయతీరాజ్ రోడ్ల బలోపేతం అంశంపైన దృష్టి సారించి వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీతో పాటు పంచాయతీరాజ్ శాఖ,పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కెటిర్ తెలిపారు. పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధి హామీకి సంబంధించిన రూ.1300 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా ఇంకా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో బిల్లుల చెల్లింపు ఆలస్యమైందని తెలిపారు. వచ్చే నెల 29 నాటికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పూర్తి కావాలన్న కెటిఆర్... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా కార్యకర్తలకు ఇస్తున్న సందేశాన్ని అన్ని ఆత్మీయ సమ్మేళనాల్లో చదివి వినిపించాలని తెలిపారు.ప్రతి 10 గ్రామాలకు నాలుగైదు డివిజన్లకు కలిపి ఒక ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 20వ తేదీ నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసుకుంటే 25న నియో జకవర్గ స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించుకో బోతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో,ప్రతివార్డులో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్ర స్థాయి పార్టీ ప్లీనరీ జరుగుతుందని, దీనికి పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు మాత్రమే హాజరవుతారని ఆయన తెలిపారు.

# జూనియర్ లెక్చరర్ ప్రశ్నపత్రాన్ని తెలుగులోనూ ఇవ్వండి

## టిఎస్‌పిఎస్సీని ఆదేశించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి20:** జూనియర్ లెక్చరర్ పరీక్ష ప్రశ్న పత్రాన్ని ఆంగ్లంలోనే ఇవ్వాలన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపట్టింది. పేపర్-2 ప్రశ్నపత్రం తెలుగులోనూ ఇవ్వాలని టిఎస్‌పిఎస్సీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ నిమిత్తం గతేడాది డిసెంబర్ 9న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించే పరీక్షలకు ప్రశ్నపత్రాలను ఆంగ్లంలోనే ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆదిలాబాద్‌కు చెందిన టి.విజయ్‌కుమార్ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం... ఇష్టానుసారంగా పరీక్షలు నిర్వహించడం సరికాదని వ్యాఖ్యానించింది. జేఎల్ పేపర్-2 ప్రశ్నపత్రం ఆంగ్ల,తెలుగులో ఇవ్వాలని టిఎస్‌పీఎస్సీని హైకోర్టు ఆదేశించింది.

